క్లుప్తంగా

నేటితో నామినేషన్ల ఉపసంహరణ గడువు పూర్తి

పెనమలూరు: సాధారణ ఎన్నికల నిబంధనల ప్రకారం పెనమలూరు నియోజకవర్గంలో నామినేషన్ల ఉపసంహరణ గడువు సోమ వారంతో ముగయనుంది. పెనమలూరు నియోజకవర్గంలో మొత్తం 17 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. వీటిలో ఐదు నామినేషన్లు పరిశీలనలో సక్రమంగా లేవని తొలగించారు. ఇక 12 నామినేషన్లను రిటర్నింగ్ అధికారి ఆమోదించారు. ఈ 12 నామినేషన్లలో ఉపసంహరణ చేసుకునే వారు సోమవారం మధ్యాహ్నం 3 గంటలలోపు రిటరి ్నంగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్లు ఉపసంహరించుకోవచ్చు. అనంతరం పోటీలో ఉన్న తుది అభ్యర్థుల జాబితాతో పాటు ఎన్నికల సింబల్స్ ఆర్‌ఓ ప్రకటిస్తారు.

గన్నవరం: గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి నామినేషన్ల ఉపసంహరణ గడువు సోమవారంతో ముగియ నుంది. ఈ నెల 26వ తేదీతో నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ముగిసిన అనంతరం అసెంబ్లీ బరిలో 14 మంది అభ్యర్థులు నిలిచారు. వీరిలో గుర్తింపు పొందిన, నమోదిత రాజకీయ పార్టీలకు సంబంధించిన అభ్యర్థులు ఎనిమిది మంది ఉండగా, స్వతంత్ర అభ్యర్థులు ఆరుగురు ఉన్నారు. సోమవారం సాయంత్రం నామినేషన్ల ఉపసంహరణ గడువు పూర్తికాగానే పోటీలో ఉన్న స్వతంత్ర అభ్యర్థులకు రిటర్నింగ్ అధికారి గుర్తులు కేటాయించనున్నారు. టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావును విభేదిస్తూ బీజేపీ నేతలు కొర్రపోలు శ్రీనివాసరావు, సర్నాల విజయదుర్గ స్వతంత్ర అభ్యర్థులుగా పోటీలో నిలిచారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థి డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ పేరును సరిపోలిన వల్లభనేని మోహన్ వంశీ కృష్ణ అనే వ్యక్తిని స్వతంత్ర అభ్యర్థిగా యార్లగడ్డ వర్గీయులు పోటీలో నిలిపారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి



ఉయ్యూరు: మండలంలోని చిన ఓగిరాల గ్రామంలో టీడీపీకి చెందిన 30 కుటుంబాలు ఆదివారం వైఎస్సార్ సీపీలో చేరాయి. పార్టీ నాయకులు పాలడుగు శివజ్యోతి, పాలడుగు వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో కార్యకర్తలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీ నియోజకవర్గ నేతలు చలసాని స్మిత గౌతమ్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

నేడు మంత్రి జోగి పర్యటన

కంకిపాడు: మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జోగి రమేష్ ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఏఎంసీ వైస్ చైర్మన్ మాదు వసంతరావు తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సోమవారం ఉదయం 7.30 గంటలకు గొల్లగూడెం, 9 గంటలకు కోలవెన్ను, సాయంత్రం 4 గంటలకు గొడవర్రు గ్రామాల్లో మంత్రి జోగి రమేష్ పర్యటిస్తారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పాలన, ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థిస్తారన్నారు. ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తిచేశారు.

మజ్జిగ పంపిణీ



పెనమలూరు: పోరంకిలో శివసతి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం మజ్జిగ పంపిణీ చేశారు. గ్రామంలో తూముల సెంటర్‌లో ట్రస్టు ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రతి రోజూ మినరల్ వాటర్ ప్రయాణికులకు అందజేస్తున్నారు. కాగా ఆదివారం ట్రస్టు సభ్యులు ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బొర్రాకనకదుర్గ, వైఎస్సార్ సీపీ నేతలు బొర్రా కృష్ణ, శ్రీనివాసరావు, కుందేటి శివరామామకృష్ణ, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

నేటి నుంచి వేసవి విజ్ఞాన శిబిరాలు

గన్నవరం రూరల్: మండలంలోని ముస్తాబాద, పురుషోత్తపట్నం శాఖా గ్రంథాలయాల్లో ఈ నెల 29వ తేదీ నుంచి జూన్ నెల 7వ తేదీ వరకూ వేసవి విజ్ఞాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారులు కె. జ్యోతి, కె.కృపానందం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. విద్యార్థులకు వేసవి విరామాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ఈ శిబిరాలలో కథలు చెప్పించటం, పుస్తకాలు చదివించటం, చిత్రలేఖనం వంటి పోటీలు నిరంతరం నిర్వహిస్తామన్నారు. దీంతో వారిలోని సృజనకు పదును పెట్టినట్లు అవుతుందని వివరించారు. విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు.

ప్రొఫెసర్ ఫణి శ్రీనివాస్‌కు లీడర్ షిప్ అవార్డు

గన్నవరం రూరల్: మండలంలోని మాదలవారి గూడెం లింగయాస్ ఇంజినీరింగ్ కళాశాలలో పని చేస్తున్న ప్రొఫెసర్ ఫణి శ్రీనివాస్‌కు అవుట్ స్టాండింగ్ రీసెర్చి అండ్ లీడర్ షిప్ అవార్డు వరించింది. ఈ మేరకు ఆయన చేసిన ప్రయోగాలు, రీసెర్చి పేపర్‌లు, ప్రజెంటేషన్ స్కిల్స్, అడ్మినిస్ట్రేటివ్ నాలెడ్జ్‌ని గుర్తించిన సైంటిస్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్‌ప్రెస్ ప్రముఖులు మద్రాస్ ఐఐటీలో ఈ పురస్కారం అందజేశారు. కళాశాల చైర్మన్ గద్దె రాజ్‌లింగ్, ప్రిన్సిపాల్ రవీంద్ర కృష్ణ, అధ్యాపకులు ఫణి శ్రీనివాస్‌ను అభినందించారు.

వేసవి..విజ్ఞానం..వినోదం

- గ్రంథాలయాల్లో ఈ నెల 29 నుంచి వేసవి విజ్ఞాన శిబిరాలు
- వేసవి సెలవుల్లో పఠనాశక్తి, విజ్ఞానం పెంపుదలే లక్ష్యం
- జూన్ 7 వరకూ కొనసాగింపు
- సన్నద్ధమైన జిల్లా గ్రంథాలయ సంస్థ

కంకిపాడు: వేసవి సెలవుల విరామ సమయం సైతం సద్వినియోగం అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. సెలవుల్లో సమయం వృథా కాకుండా విద్యార్థుల్లో పఠనాశక్తి, సృజనాత్మక పెంపొందించటం లక్ష్యంగా విజ్ఞాన శిబిరాలను నిర్వహిస్తోంది. ప్రభుత్వ మార్గదర్శకాలతో ఈనెల 29వ తేదీ నుంచి అన్ని గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిబిరాలు నిర్వహించనున్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లా పరిధిలో అన్ని గ్రంథాలయాల్లో వేసవి శిబిరాలను సమర్థంగా నిర్వహించేందుకు జిల్లా గ్రంథాలయ సంస్థ అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసింది.

ఉమ్మడి కృష్ణా జిల్లా వ్యాప్తంగా...

జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి కృష్ణా జిల్లా వ్యాప్తంగా 109 గ్రంథాలయాలు ఉన్నాయి. వీటిలో గ్రేడ్-1 గ్రంథాలయాలు 8, గ్రేడ్-2 గ్రంథాలయాలు 18, గ్రేడ్-3, గ్రామీణ గ్రంథాలయాలు 83 ఉన్నాయి. ప్రభుత్వం ఈ నెల 24వ తేదీ నుంచి వేసవి సెలవులను ప్రకటించింది. వేసవిలో విద్యార్థులకు గ్రంథాలయాల సేవలను మరింత చేరువ చేసే ఉద్దేశంతో ప్రభుత్వం, గ్రంథాలయ సంస్థ వేసవి విజ్ఞాన శిబిరాలు నిర్వహించనుంది.



తెన్నేరు శాఖా గ్రంథాలయంలో క్యారమ్స్ ఆడుతున్న చిన్నారులు (ఫైల్)

ఈ నెల 29 నుంచి జూన్ 7 వరకూ నిర్వహణ..

వేసవి శిబిరాలు ఈ నెల 29వ తేదీన ప్రారంభమై జూన్ 7వ తేదీతో ముగుస్తాయి. ప్రతి రోజూ ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకూ ఆయా గ్రంథాలయాల పరిధిలో శిబిరాలను నిర్వహించనున్నారు. కథలు వినటం, పుస్తక పఠనం, పుస్తక సమీక్షలు, పెద్దల నుంచి విన్న అముద్రిత కథలు చెప్పటం, చిత్రలేఖనం, పేపర్ ఆర్ట్, థియేటర్ ఆర్ట్, క్రీడలు, మొదలైన సృజనాత్మక కార్యక్రమాలను వేసవి శిబిరాల్లో ప్రోత్సహిస్తారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకూ విద్యనభ్యసించే విద్యార్థులు ఈ శిబిరాల్లో పాల్గొని తమ విజ్ఞానాన్ని పెంపొందించుకునేలా చర్యలు తీసుకోవాలని గ్రంథాలయాధికారులకు జిల్లా గ్రంథాలయ సంస్థ ఆదేశాలిచ్చింది.

విద్యాభివృద్ధే లక్ష్యంగా...

గతంలో సమ్మర్ క్యాంపుల నిర్వహణ ప్రస్తావనే లేదు. కేవలం గ్రంథాలయ వారోత్సవాల నిర్వహణకే పరిమితమైన పరిస్థితి. కానీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వేసవి సెలవుల్లో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక, పఠనాశక్తి పెంపొందేలా చర్యలు తీసుకుంది. ఇందు కోసమే విజ్ఞాన శిబిరాలను వరుసగా నాలుగేళ్లుగా నిర్వహిస్తూనే ఉంది. ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో పూర్తిగా అధికారుల పర్యవేక్షణలో ఈ దఫా శిబిరాలను కొనసాగిస్తున్నారు. శిబిరాలకు వచ్చే విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు కల్పించేలా మార్గదర్శకాలను జారీ చేశారు.

అంతా షెడ్యూల్ ప్రకారమే..

వేసవి విజ్ఞాన శిబిరాలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. ఉదయం 8 నుంచి 8.30 వరకూ కథలు వినటం, 8.30 నుంచి 10 గంటల వరకూ క్రీడలు, 10.10 నుంచి10.30 వరకూ పుస్తక సమీక్ష, 10.30 నుంచి 11 గంటల వరకూ చదవటం మాకిష్టం పేరుతో కథలు చెప్పటం, 11 గంటల నుంచి 12 వరకూ స్పోకెన్ ఇంగ్లిషు/ చిత్రలేఖనం, పెయింటింగ్ వేయడం, క్రాఫ్ట్, మ్యూజిక్ నేర్చుకోవడం/డ్యాన్స్/చెస్/క్యారమ్స్ నేర్చుకోవటం వంటి కార్యక్రమాలు నిర్వహించాలని చేయాలని నిర్దేశించారు.



నృత్యం ప్రదర్శిస్తున్న చిన్నారులు (ఫైల్)

సేవలు వినియోగించుకోవాలి

విద్యార్థుల్లో పఠనాశక్తి పెంచటం, గ్రంథాలయాల సేవలను చేరువ చేయటం ప్రధాన లక్ష్యం. సుమారు 45 రోజులు పాటు ఈ శిబిరాలు నిర్వహిస్తాం. ఎంతో సమర్థంగా లక్ష్యాలను అధిగమించేలా శిబిరాలను నిర్వహించాలని సిబ్బందికి సూచనలు ఇచ్చాం. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనను వెలికి తీసేలా శిబిరాలు నిర్వహిస్తాం.

– ఎం.నగేష్, కార్యదర్శి, జిల్లా గ్రంథాలయ సంస్థ

బాధ్యతతో సేవలు అందిస్తా..!

ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశంలో మంత్రి జోగి రమేష్

ఉయ్యూరు: 'సమాజంలో సేవాభావం అనే పదానికి అర్థం ఆర్యవైశ్యులు. ప్రతి స్వచ్ఛంద సంస్థ ఆర్యవైశ్యులను స్ఫూర్తిగా తీసుకునే సేవా కార్యక్రమాలు చేస్తుంది. నాకు సేవ చేయాలనే ప్రేరణ కల్పించింది మహానేత వైఎస్సార్ ఒకరైతే....మరొకరు ఆర్యవైశ్యులు..మీ బిడ్డగా చెబుతున్నా.. బాధ్యతతో సేవ చేస్తా...నమ్మి నాతో నడవండి..అండగా ఉంటాను' అని మంత్రి జోగి రమేష్ అన్నారు. పట్టణంలోని ఊరాస్ కల్యాణ మండపంలో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం ఆదివారం నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి, పెనమలూరు అభ్యర్థి జోగి రమేష్ ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఆర్యవైశ్యుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆర్య వైశ్యులు, వ్యాపారుల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలను నమోదు చేసుకున్నారు. మంత్రి రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో వ్యాపార రంగాలు అభివృద్ధి చెందాయన్నారు. జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలతో కరోనా వంటి క్లిష్ట సమయంలోనూ చిన్న, మధ్యతరహా వ్యాపారాలు నిలదొక్కుకున్నాయన్నారు. జిల్లాలో పోర్టు పనులు త్వరలో పూర్తవుతున్నాయన్నారు. వ్యాపార రంగం మరింతగా అభివృద్ధి సాధిస్తుందన్నారు. సమాజంలో సేవ చేయాలనే ఆలోచన, ప్రేరణకు నాంది ఆర్యవైశ్యులేనన్నారు. వ్యాపారులకు అండగా ఉంటానని, ఏ కష్టం రాకుండా చూసుకుంటానని తెలిపారు. విశ్వసించి తనకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. దొంగలు చెప్పే మాటలు నమ్మవద్దని కోరారు. సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ అబు కలాం, నాయకులు చలసాని స్మిత గౌతమ్, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు వెంట్రప్రగడ బాబ్జి, కౌన్సిలరు ఊర శ్రీవాణి, నాయకులు ఊర కిషోర్, ఊర నాగిన్, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.



ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జోగి రమేష్

సంక్షేమ ప్రభుత్వం స్థాపిద్దాం

కంకిపాడు: వైఎస్సార్ సీపీకి అండగా నిలిచి సంక్షేమ ప్రభుత్వాన్ని స్థాపించుకోవాలని రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ అభ్యర్థి జోగి రమేష్ కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు. కుమార్తె రేష్మ ప్రియాంకతో పాటుగా జోగి సోదరీమణులు మండలంలోని మారేడుమాక గ్రామంలో శనివారం రాత్రి ఇంటింటి ప్రచారం సాగించారు. ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పాలన వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో మచిలీపట్నం పార్లమెంటు, పెనమలూరు అసెంబ్లీ స్థానాలకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ విజయాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ సీహెచ్ ఆదర్శకుమార్, జెడ్పీటీసీ బాకీ బాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ మాదు వసంతరావు, వైస్ ఎంపీపీ కలపాల ప్రకాష్, ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ నందిపాటి బిందుమాధవి, ఎంపీటీసీలు తోకల ఉమాదేవి, ఉప్పలూరు శాంతి, లాం పార్వతి, సర్పంచ్‌లు లాం సోనియా, మేరుగు విజయ చంద్రశేఖర్, జుజ్జవరపు ఎలీషా, సొసైటీ చైర్మన్‌లు వీరంకి నరేష్, టొక్కెం సతీష్‌కుమార్, స్థానిక నాయకులు వీర్లమోహన్‌రావు, గుంటగాని ప్రదీప్, చోడవరపు నవీన్, కొలుసు శివరామయ్య, లాం సురేష్, చెన్నుబోయిన సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న జోగి రమేష్ కుటుంబ సభ్యులు

సీఎంగా జగనన్నను గెలిపించుకుందాం

నున్న(విజయవాడరూరల్): ఫ్యానుగుర్తుకు ఓట్లు వేసి మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని ఆదివారం నున్న గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు గడప గడపకు వెళ్లి విస్తృతంగా పర్యటించారు. వైఎస్సార్ సీపీ గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీమోహన్, ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర రావులను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధి వివరాల బ్రోచర్లను అందజేశారు. గ్రామంలో 13 బూత్‌ల వారీగా కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి కుటుంబానికి వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నారు. 3, 4, 1 వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ కన్వీనర్ పోలారెడ్డి చంద్రారెడ్డి, సర్పంచి కాటూరి సరళ, ఉప సర్పంచి కలకోటి బ్రహ్మానందరెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ యర్కారెడ్డి నాగిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పోలారెడ్డి ప్రసాద్‌రెడ్డి, బొంతు సరోజిని, పార్టీ నాయకులు భీమవరపు శివరామ్‌రెడ్డి, జీతం శ్రీనివాసరావు, ముత్తారెడ్డి, దండు సుబ్రహ్మణ్యంరాజు, పార్టీ కన్వీనర్లు, మండల ఎస్సీసెల్ చైర్మన్ తగరం రవీంద్ర, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



నున్న లో ఇంటింటికెళ్లి ప్రచారం చేస్తున్న పార్టీ నాయకులు

వివక్ష లేని పాలన వైఎస్ జగన్‌కే సాధ్యం

వైఎస్సార్ సీపీ గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీమోహన్

హనుమాన్‌జంక్షన్ రూరల్: కుల, మత, ప్రాంత, రాజకీయ పక్షపాతం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు సీఎం చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని వైఎస్సార్ సీపీ గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీమోహన్ అన్నారు. బాపులపాడు మండలం రేమల్లే, ఉమామహేశ్వరపురం, కోడూరుపాడు, అంపాపురంలో ఆదివారం ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు ఆయనకు ఎదురేగి సాదర స్వాగతం పలికారు. తీన్‌మార్ డప్పు వాయిద్యాలు, పెద్ద ఎత్తున బాణ సంచా పేల్చి, పూలవర్షం కురిపిస్తూ వల్లభనేని వంశీకి అపూర్వ స్వాగతం పలికారు. జై జగన్, జై వంశీ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ అడుగడుగునా ఆయనకు బ్రహ్మరథం పట్టారు. గ్రామ గ్రామాన వల్లభనేని వంశీ ఎన్నికల ప్రచారానికి విశేష ఆదరణ లభించింది. ప్రచార రథంపై నుంచి వల్లభనేని వంశీతో పాటు ఏపీ ఆర్టీసీ చైర్మన్ కనుమూరి సుబ్బరాజు, వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ గోసుల శివభరత్‌రెడ్డి ప్రజలకు అభివాదం చేస్తూ వీధుల్లో ముమ్మరంగా పర్యటించారు. మండుటెండలను లెక్కచేయకుండా పార్టీలకు అతీతంగా ప్రజలు వల్లభనేని వంశీకి మద్దతు తెలిపేందుకు ప్రచారానికి తరలివచ్చారు. అడుగడుగునా మహిళలు మంగళహారతులు పడుతూ ఆయనపై అభిమానాన్ని చాటుకున్నారు. యువత బైక్ ర్యాలీ, మహిళల ఆనంద నృత్యాలతో వంశీ ప్రచారం ఉత్సాహంగా సాగింది. దేశంలో మరెక్కడ లేనివిధంగా రాష్ట్రంలో విప్లవాత్మక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు మద్దతు పలకాలని వల్లభనేని వంశీ కోరారు. మన బడి నాడు-నేడు, అమ్మ ఒడి, రైతు భరోసా, వైఎస్సార్ చేయూత, కాపు నేస్తం, వాహన మిత్ర, జగనన్న విద్యా దీవెన వంటి సంక్షేమ పథకాలు నిరాటంకంగా కొనసాగటానికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మళ్లీ రావాలని ఆయన చెప్పారు. గత ఎన్నికల్లో ప్రకటించిన మేనిఫెస్టోను 99 శాతం అమలు చేసిన సీఎం వైఎస్ జగన్ ప్రజల నమ్మకాన్ని చూరగొన్నారని చెప్పారు. టీడీపీ ఎన్నికల హామీలను ప్రజలు విశ్వసించే పరిస్థితిలో లేరని వంశీ పేర్కొన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గన్నవరం ఎమ్మెల్యే, మచిలీపట్నం పార్లమెంట్ స్థానాలను అఖండ మెజార్టీతో గెలిపించాలని వంశీ అభ్యర్థించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు నక్కా గాంధీ, మండల మాజీ అధ్యక్షుడు యనమదల సాంబశివరావు, జేసీఎస్ మండల కన్వీనర్ ఆవిర్నేని శేష గిరిరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కొమరవల్లి గంగా భవాని, ఎంపీపీ యర్రగొర్ల నగేష్, సర్పంచ్‌లు కాకాని సంజయ్, చౌటపల్లి భారతి పాల్గొన్నారు.



అంపాపురంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీ

సామాజిక న్యాయమే జగనన్న లక్ష్యం

మంత్రి జోగి రమేష్

పెనమలూరు: సామాజిక న్యాయం చేకూర్చడమే జగనన్న లక్ష్యమని, అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి సంక్షేమ పాలన అందిస్తున్నారని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి, పెనమలూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జోగి రమేష్ అన్నారు. ఆయన ఆదివారం కానూరు సనత్‌నగర్‌లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత రామాలయం వద్ద పూజలు చేశారు. మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ సమాజంలో అసమానతలు తొలగించటానికి జగనన్న సామాజిక న్యాయం చేస్తున్నారన్నారు. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓబీసీలకు సంక్షేమ పథకాలు అమలు చేసి, వారి ఆర్థిక స్థితిగతులు మెరుగుపర్చే విధంగా చర్యలు చేపట్టారన్నారు. విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చారని తెలిపారు. అక్కాచెల్లెమ్మలు స్వశక్తితో జీవించే విధంగా అనేక అవకాశాలు కల్పించారన్నారు.

చంద్రబాబు మాటలు నమ్మవద్దు

చంద్రబాబు మోసగాడని, ఆయన మాటలు ప్రజలు నమ్మవద్దని జోగి రమేష్ అన్నారు. 2014 సంవత్సరం ఎన్నికల్లో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి దగా చేశాడన్నారు. ఇప్పుడు ఆచరణ యోగ్యం కాని పథకలు ప్రకటించి మరలా ప్రజలను మోసం చేసే పనిలో ఉన్నాడని విమర్శించారు. మాజీ సర్పంచి దేవభక్తుని సుబ్బారావు, తాడిగడప మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షుడు అన్నే శ్రావణ్‌కుమార్, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ దేవభక్తుని సుబ్బారావు, నేతలు దేవినేని గౌతం, చాంద్‌బాషా, దేవినేని స్మిత, బొర్రాకృష్ణ, సిద్దిక్, ఖాదర్, లతీఫ్, పఠాన్ అహ్మద్, రెహమాన్, షాబు, మణికంఠ, సైకం చినబాబు, అజీజుల్లా పలువురు పాల్గొన్నారు.



కానూరు సనత్‌నగర్‌లో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి జోగి రమేష్

కట్నం వేధింపులపై కేసు నమోదు

పెనమలూరు: కట్నం కోసం వేధిస్తున్న అత్తింటివారిపై పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు. పెనమలూరు సీఐ టీవీవీ. రామారావు తెలిపిన వివరాల ప్రకారం.. కానూరు సాయినగర్‌కు చెందిన అర్షియాబేగం 2018 సంవత్సరంలో హైదరాబాద్‌కు చెందిన షేక్ అహ్మద్‌షాను వివాహం చేసుకుంది. భార్యభర్తలకు మనస్పర్థలు రావటంతో విడాకులు తీసుకున్నారు. కాగా 2023 సంవత్సరం అక్టోబర్ నెలలో కొండపల్లికి చెందిన రఫీవుద్దీన్‌ను కట్నకానుకలు ఇచ్చి వివాహం చేసుకుంది. వీరు హైదరాబాద్‌లో కాపురం పెట్టారు. కాగా భర్త అదనపుకట్నం తీసుకురమ్మని వేధించసాగాడు. పైగా అతను అప్పటికే మూడు వివాహాలు చేసుకొని భార్యలను వదిలేశాడు. అదనపు కట్నం తీసుకురాలేదని భార్యపై దాడి చేసేవాడు. భర్తతో పాటు అత్త షమీమ్, మామ షేక్ మోహిద్దీన్ వేధిస్తుండటంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుతో అత్తింటివారిపై కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

బాబు హామీలు పచ్చిమోసం

పెనమలూరు: జగనన్న ప్రజాపాలన అందిస్తారని మంత్రి జోగి రమేష్ తనయులు జోగి రాజీవ్, జోగి రోహిత్ అన్నారు. వారు తాడిగడప మున్సిపాలిటీ యనమలకుదురు 15వ డివిజన్‌లో ఆదివారం ఎన్నికల ప్రచారం చేశారు. రాజీవ్, రోహిత్ మాట్లాడుతూ జగనన్నను ఈ ఎన్నికలలో గెలిపించితే సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. సంక్షేమ పథకాలు ఏనాడు అమలు చేయని చంద్రబాబు ఇప్పుడు సంక్షేమ పథకాల గురించి హామీలు ఇవ్వటం పచ్చి మోసమని గుర్తించాలని కోరారు. వచ్చే ఐదేళ్లలో సంక్షేమ పాలన కావాలంటే జగనన్నను తిరిగి సీఎంను చేయాలన్నారు. గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ ఈడే చాముండేశ్వరి, నేతలు మరీదు శ్రీనివాసరావు, కోసూరి నరేష్‌కుమార్, ఈడే గోపాలకృష్ణ, అష్రఫ్, అనీల్‌రెడ్డి, మధు యాదవ్, సలీం, పాల్గొన్నారు.

ఉయ్యూరు: సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించాలని రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ తనయులు జోగి రాజీవ్, జోగి రోహిత్ కోరారు. ఉయ్యూరు నాలుగో వార్డులో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఎన్నికల మేనిఫెస్టోను వివరిస్తూ ఫ్యాన్ గుర్తుపైనే రెండు ఓట్లూ వేయాలని ఓట్లు అభ్యర్థించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ సోలే సురేష్‌బాబు, షేక్ అబుకలాం, కౌన్సిలర్లు డాక్టర్ జంపాన పూర్ణిమ, గోన మదన్, గుంజా సుధాకర్, కో ఆప్షన్ సభ్యుడు షేక్ ఖలీల్, జంపాన కొండల రావు, అబ్దుల్ సద్దాం, అహ్మద్ ఖాన్, సలీంబేగ్, వల్లూరు కళాధర్, ఉయ్యూరు సుధాకర్, పెనుమూడి సంజయ్, దిరిశం ఇందిరా ప్రియదర్శిని, దిరిశం జ్యోతిర్మయి, బాలి పాల్గొన్నారు.

కంకిపాడు: మండలంలోని ఉప్పలూరులో మంత్రి జోగి రమేష్ కుమార్తె రేష్మ ప్రియాంక ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజా సంక్షేమం కోసం వైఎస్సార్ సీపీ విడుదల చేసిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ మాదు వసంతరావు, సర్పంచ్ లాం సోనియా, ఎంపీటీసీ లాం పార్వతి, ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ నందిపాటి బిందుమాధవి, సర్పంచ్‌లు జుజ్జవరపు ఎలీషా, సీహెచ్ ఆదర్శకుమార్, ఎంపీటీసీలు ఉప్పలూరు శాంతి, చిట్టూరి ప్రసాద్, నాయకులు లాం సురేష్, చెన్నుబోయిన సుబ్బారావు, కంకిపాటి రమేష్, బీహెచ్ రాజగోపాల్‌రెడ్డి, బీహెచ్ నాగిరెడ్డి, కలపాల వజ్రాలు, జె.నాగేశ్వరరావు, గుడ్డేటి రాజా, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



యనమలకుదురులో ఎన్నికల ప్రచారంలో జోగి రాజీవ్

జగనన్న మేనిఫెస్టోతో అన్ని వర్గాలకు మేలు

రామవరప్పాడు: వైఎస్సార్ సీపీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా ఉందని గొల్లపూడి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కొమ్మా కోటేశ్వర రావు అన్నారు. విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడులో వైఎస్సార్ సీపీ గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీమోహన్ విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ చెన్ను ప్రసన్నకుమారి, జెడ్పీటీసీ సువర్ణరాజు, పార్టీ నాయకులు, ఎంపీటీసీ, వార్డు సభ్యులతో కలిసి కోటేశ్వరరావు ఇంటింటికీ వెళ్లి జగనన్న సంక్షేమ పథకాలు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు ప్రకటించినవి సూపర్ సిక్స్ పథకాలు కావని సూపర్ కాపీ పథకాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీమోహన్‌ను ఎమ్మెల్యేగా మరోకసారి అఖండ మేజారిటీతో విజయం చేకూర్చాలన్నారు. ఎంపీపీ చెన్ను ప్రసన్నకుమారి మాట్లాడుతూ పేదల అభ్యున్నతే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టో విడుదల చేశారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సువర్ణరాజు, మాజీ ఉపసర్పంచ్ చెన్ను కమల్‌రాజు, యూత్ నాయకులు పిన్నిబోయిన రవికుమార్, ఎంపీటీసీ పైలా లక్ష్మి, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



ప్రసాదంపాడులో ప్రచారం నిర్వహిస్తున్న కోటేశ్వరరావు, ప్రజాప్రతినిధులు

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా మేనిఫెస్టో

కంకిపాడు: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోను ప్రకటించిందని ఏఎంసీ వైస్‌చైర్మన్ మాదు వసంతరావు అన్నారు. ప్రొద్దుటూరు గ్రామంలో చేపట్టనున్న ఎన్నికల ప్రచారం కార్యక్రమం, బూత్ కమిటీల పనివిధానంపై కంకిపాడులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆదివారం రాత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. వసంతరావు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను, ఇవ్వని వాటిని సైతం నెరవేర్చి ప్రజల సంక్షేమానికి పాటుపడ్డ ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ప్రతి కార్యకర్త, నాయకుడు, ప్రజాప్రతినిధులు మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, సార్వత్రిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ప్రొద్దుటూరు గ్రామంలో చేపట్టనున్న ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. సమావేశంలో పార్టీ నేతలు భీమవరపు నాగిరెడ్డి, భీమవరపు గిరిరెడ్డి, బీహెచ్ రాజగోపాల్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, వల్లె రాజు, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కంకిపాడు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మాట్లాడుతున్న ఏఎంసీ వైస్ చైర్మన్ వసంతరావు

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
పెనమలూరు డివిజన్
90105 77706 (ఉయ్యూరు)
99122 20539 (పెనమలూరు)
90102 10382 (గన్నవరం)
Office mail : sakshiads@gmail.com